## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, జనవరి 17 : విద్యుత్ మరమ్మతుల కారణంగా సురారం సబ్‌స్టేషన్ పరిధి 11 కె.వి. వెంకట్రాం నగర్ ఫీడర్ లో శనివారం మధ్యాహ్నం 1 గంట నుంచి 4 : 30 వరకు, 11 కె.వి. రాజీవ్‌గాంధీ నగర్ ఫీడర్ లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని షాపూర్ నగర్ ఏఈ ఈఎస్ఆర్ కృష్ణ శుక్రవారం తెలిపారు. వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వర్సిటీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

జేఎన్‌టీయూహెచ్‌లో క్యాంపస్ క్లీన్ కార్యక్రమంలో వీసీ బాలకృష్ణారెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు.. విద్యార్థులు

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి వైస్ చాన్స్‌లర్ వి.బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం వర్సిటీలో నిర్వహించిన క్యాంపస్ క్లీన్ కార్యక్రమాన్ని వైస్ చాన్స్‌లర్, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు ప్రారంభించారు. వైస్ చాన్స్‌లర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీ అవరణలోని క్లాస్‌రూంలు, హాస్టల్స్, లైబ్రరీలు, ఇతర ప్రాంతాలను విద్యార్థులు బాధ్యత తీసుకొని శుభ్రంగా ఉంచాలని సూచించారు. వర్సిటీలో పరిశుభ్రతకు తరుచుగా క్యాంపస్ క్లీన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

మేయర్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ సాబేర్‌ఆలీలకు వినతిపత్రం అందజేస్తున్న కో – ఆప్షన్ సభ్యురాలు చంద్రగిరి జ్యోతిసతీశ్

స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

దుండిగల్, జనవరి 17 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి పూజిత ఎన్‌క్లేవ్, కేకేఎం కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ కార్పొరేషన్ కో – ఆప్షన్ సభ్యురాలు(బీఆర్ఎస్) చంద్రగిరి జ్యోతిసతీశ్ అన్నారు. శుక్రవారం ఆమె మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ సాబేర్‌ఆలీని కలిసి వినతిపత్రం అందజేశారు. జ్యోతిసతీశ్ మాట్లాడుతూ.. హిల్ కౌంటీ సర్కిల్ నుంచి సాయిబాబా గుడి వరకు సీసీ రోడ్డు, కేకేఎం కాలనీ ఫేజ్ – 3, సత్యంవ్యాలీలో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. కేకేఎం కాలనీ ఫేజ్ – 4, పూజిత ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యే నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని, 15,16వ డివిజన్లలో నిర్మించిన డ్వాక్రా మహిళల భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని, రాజీవ్‌గాంధీ నగర్‌లోని వైకుంఠధామాన్ని అభివృద్ధి పరచాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిజాంపేట్, బాచుపల్లిలోని డబుల్‌బెడ్ రూం ఇండ్ల సముదాయాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని పలుఅభివృద్ధి పనులపై కార్పొరేటర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, కమిషనర్ సాబేర్‌ఆలీ, అధికారులు పాల్గొన్నారు.

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డిని హిల్‌కౌంటీలోని వారి నివాసంలో కలిశారు. క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు నిజాంపేట్ క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుచ్చకాయల జాషువా,జనరల్ సెక్రటరీ అబ్రహం, సెక్రటరీ దేవరాజు, రమేశ్ నెహేమియా, జేమ్స్, దావీదు మహారాజ్, షాడ్రక్, అనిల్ రాజా, ఆనంద్ పాల్గొన్నారు.

అల్లాపూర్ : సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. శుక్రవారం రాజీవ్‌గాంధీ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ రైల్వే అండర్‌పాస్ వద్ద మ్యాన్‌హోల్ పొంగుతుండడంతో మురుగునీరు నిలచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. జలమండలి అధికారులకు సమాచారం అందించిన కార్పొరేటర్ సత్వరమే సమస్యను పరిక్షించాలని కోరారు. కార్పొరేటర్ ఆదేశాలతో సిబ్బంది పూడిక తీయడంతో మురుగునీరు సఫీగా వెళ్లింది.

# ఆరోగ్యమే మహాభాగ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలంతా ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు అన్నారు. జాతీయ రాహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలోని ఆర్టీఏ కార్యాలయంలో సిబ్బంది, వాహనదారులు, సేవల కోసం వచ్చిన వారికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చక్కని ఆరోగ్యానికి మితంగా ఆహారం, నిత్యం నడక, వ్యాయామం అలవాటు చేసుకోవాలని కోరారు. రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ , కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనదారులు, బాటాసారులందరూ రూల్స్ పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీఏ ఆఫీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- కేపీహెచ్‌బీ కాలనీ

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం క్యాంపు ఆఫీస్‌లో నియోజకవర్గానికి చెందిన రిజువానా సుల్తానా (మహమ్మద్ అబ్దుల్ వాహెద్)కు రూ.2లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదకు వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. అర్హులందరూ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర

## అక్రమనిర్మాణాలపై చర్యలు శూన్యం

దూలపల్లి సెయింట్ మార్టిన్ వెనకాల అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీషెడ్డు

కుత్బుల్లాపూర్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ నుంచి అనుమతులు లేకుండా నిర్వాహకులు నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దూలపల్లి సెయింట్ మార్టిన్ వెనకాల కొందరు భారీషెడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. అధికారులు అటువైపునకు కన్నెత్తి చూడకపోవడంపై వారి పని తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా సాగుతున్న పలు షెడ్డు నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న గాంధీ శిల్పబజార్ మేళాలో భాగంగా శుక్రవారం సాయంత్రం నృత్యకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో నేహా సింగ్ శిష్యబృందం జానపద నృత్యాలతో అలరించారు. కోలాటం, బిహు, లంబాడి, ఓయిలాట్టం, ఉత్తరాఖండ్ జానపద నృత్యం, సంబల్పూరి, భాంగ్రా, కావడి చిందు అంశాలు ప్రదర్శించారు.
- కొండాపూర్

## జయభేరి పార్కు ప్రాంతంలో పునరుద్ధరణ పనులు

కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్కు ప్రాంతంలో ఉన్న ఓ పార్కు స్థలం ఆక్రమణకు గురైయ్యే పరిస్థితి ఉందని మహదేవా సేవా ట్రస్ట్ ప్రతినిధులు కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరికి వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ స్పందించి.. ఆక్రమణకు గురికాకుండా అధికారులు, సిబ్బందితో కలిసి పార్కు స్థలాన్ని పరిరక్షించి, పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు వి.రాకేశ్ రెడ్డి, రవికాంత్‌రెడ్డి, కొండపల్లి రాకేశ్‌కుమార్, మాధవరావు పాల్గొన్నారు.
- కుత్బుల్లాపూర్

## యువకుడు అదృశ్యం

మూసాపేట, : మద్యంమత్తులో ఊరెళ్తున్నానని బయలుదేరిన యువకుడు అదృశ్యమైన ఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ కె.ముత్తు కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా నర్సాపూర్‌నకు చెందిన ఒల్లెపు సాయన్న 4న మూసాపేటలోని బంధువుల వద్దకు వచ్చాడు. వారు సైబర్ సిటీ మెరీనా స్కైస్ అపార్ట్‌మెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనికి కుదిర్చారు. 7న మద్యంతాగి ఊరు వెలుతున్న అని చెప్పి వెళ్లాడు. ఊరుకు చేరుకోకపోవడంతో.. తల్లిదండ్రులు, బంధువులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోయింది. తల్లిదండ్రులు శుక్రవారం కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 87126 63145, 79898 83565 నంబర్లను సంప్రదించాలని సీఐ తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. (కేజీ – రూపాయల్లో ..) టమాట 11, వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకర 45, బీర 35, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 47, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 30, దొండ 50, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 33, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీరా 28, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ (1) 18, కందగడ్డ 60, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 32, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 80, వెల్లుల్లి 340, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## హెచ్ఎంటీ భూముల్లో ఆక్రమణల తొలగింపు

దుండిగల్, జనవరి 17 : ' హెచ్ఎంటీ భూముల ఆక్రమణ ' పేరిట ' నమస్తే తెలంగాణ ' దినపత్రికలో శుక్రవారం ప్రచురించిన కథనానికి కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. డీటీ మల్లికార్జున్ ఆదేశాలతో గిర్ధావర్, రెవెన్యూ సిబ్బంది ఆక్రమణలు చోటుచేసుకున్న గాజులరామారం డివిజన్, శ్రీరాంనగర్ 'ఏ'లో హెచ్ఎంటీ భూములను పరిశీలించి, ఆక్రమణలకు గురవుతున్నట్లు నిర్ధారించుకున్నారు. రాత్రికి రాత్రి నిర్మించిన గదులను కొంతమేరకు కూల్చివేశారు. నిర్మాణదారులు అడ్డుపడటంతో నిలిపివేసి వెనుదిరిగారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై చర్యలు తప్పవన్నారు. ఎంతటివారున్న ఉపేక్షించబోమని హెచ్చరించారు.

వేతన ఒప్పంద అమలు పత్రాలు మార్చుకుంటున్న పరిశ్రమ యాజమాన్యం, కార్మికనాయకుడు మదన్‌గౌడ్

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్ : కార్మికుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని శ్రీనిధి సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌లోని కార్మికులకు మదన్‌గౌడ్ వరుసగా 5 అగ్రిమెంట్లు చేయించారు. శుక్రవారం యాజమాన్యంతో లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఒప్పందంలో ప్రతినెల అదనంగా తొమ్మిది వేల రూపాయలు చెల్లించేలా ఒప్పందం కుదిర్చాడు. దాంతో మదన్‌గౌడ్‌కు కార్మికులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుభాష్, సహదేవ్, ప్రధాన కార్యదర్శి అంబదాస్, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు. మదన్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉంటే సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు.

## పేకాట ఆడుతున్న 14 మంది అరెస్టు

మూసాపేట, జనవరి 17 : పేకాట ఆడుతున్న 14 మందిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ కె.ముత్తు తెలిపిన వివరాల ప్రకారం..గురువారం అర్ధరాత్రి 1:30 గంటలకు మూసాపేటలో సీతారాం జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. పోలీసులు దాడి చేసి నిర్వాహకుడు, 13మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.లక్ష 71 వేలు, 15 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.274 of 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... **Disputant**
And
B.Gopala Krishnudu and others ... **Opponents**
**NOTICE**
To
1) B.Gopala Krishnudu, S/o B.Sanjanna, aged 40 years, Occ:Sr.Executive, O/o Aurobindo Parma Limited, R/o.H.No.19-3,Dwaraka Nagar, Velgode (V), Kurnool (D).
2) P. Venkata Narayana, S/o P.Chinna Pullanna, age 38 years, Occ: Pro. Sigma Diagnostics, Nizampet, Medchel of K.V Ranga reddy (D), R/o.H.No.Flat No.501, Manish Residency, Sriniasa Nagar, Near Nalla Pochamma Temple, Nizampet,K.V Ranga Reddy Dist.
3) M.Seetha Ramulu, S/o M.Lingaiah, aged 39 years, Occ: Pro. Dhana Diagnostics,Nizampet, Medchel of K.V Ranga reddy (D), R/o.H.No. Flat No.403,S.V.S Floral Heights GRL Colony, Near Hunda Park, Nizampet, K.V Ranga reddy Dist.
4) B.Arun Kumar S/o B. Zakaraiah, aged 41 years, Occ: Pro. Nest Diagnostics,Nizampet, Medchel of K.V Ranga reddy (D), R/o.H.No. Flat No.306,Venkata Sai Hilife Apts, Road No.10, Bandari Layout, Nizampet, K.V Ranga reddy Dist. GRL Colony, ...**Opponents 1 to 4**
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-01-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

## యువత కోసం జిమ్ ఏర్పాటు

బాలానగర్ : యువత కోసం పార్టీ బస్తీలో జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీబస్తీలో రూ.18 లక్షలు జీహెచ్ఎంసీ నిధులతో జిమ్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిమ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వ్యాయామానికి సమయం కేటాయించాలని సూచించారు. వ్యాయామంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో భిక్షపతి, జయమ్మ, శోభన్ బాబు, రాజేశ్వర్, స్థానికులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి తోడ్పాటు

మియాపూర్ : కాలనీల అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఓంకార్ నగర్ బస్తీ వాసులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తాగునీటి వసతిని మెరుగు పరుస్తానని చివరి గృహం వరకు లభ్యత సమకూరేలా అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పథంలో నడిపిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రత్నాకర్, బాషా, శివ, సురేశ్, జంగయ్య, ఖాదర్, పెంటయ్య, కిషన్, జనార్దన్, సురేశ్, మత్తయ్య, ఎల్లప్ప, ముగిలేశ్, ప్రభాస్, సంపత్, ప్రభాస్, అఖిల్, భాస్కర్ , సమ్మయ్య, యాదగిరి, సంతోష్, రవి, చోటారాం పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేద్దాం

జగద్గిరిగుట్ట, జనవరి17 :ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లోలో జరిగే లక్ష డప్పులు, వేలగొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు కోరారు. శుక్రవారం జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 30 ఏండ్లుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న యాత్రకు మద్దతు కోరారు. పలువురు బీసీ కళాకారులు హాజరై సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు దరువు అంజన్న, భాస్కరాచారి, మోహన్ బైరాగి, ప్రవీణ్, డప్పు రామస్వామి, పాల్గొన్నారు.

## మోహన్‌భాగవత్ వ్యాఖ్యలపై నిరసన

జగద్గిరిగుట్ట : స్వాతంత్ర్యంపై ఆర్ఎస్ఎస్ అధినేత చేసిన వ్యాఖ్యలకు మోహన్ భాగవత్‌ను అరెస్ట్ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. జగద్గిరిగుట్టలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ్యాన్ని విమర్శించి, మనుసిద్ధాంత అమలుకు కుట్ర జరుగుతోందన్నారు. బ్రిటిష్‌వారికి మద్దతు పలికారని, సనాతన ధర్మం పేరిట జరుగుతున్న మోసాన్ని తిప్పికొట్టాలని కోరారు. ఉమామహేశ్, ప్రవీణ్, హరనాథ్, రాములు, దుర్గయ్య, వెంకటేశ్, ఇమాం, సోమన్న పాల్గొన్నారు.

**NOTICE**
January 18, 2025

**Mr. Bhavani Shankar Ketha,** son of Mr. Srinivas Ketha, resident of H.No: 109/31, Rajiv Gruha Kalpa, Suraram Colony, Medchal, Pin:500055, Telangana and Ms. Ravali Janga, daughter of Mr. Ravinder Janga, resident of Block No. 66, Room No 5, Rajeev Gruhakalpa, Suraram Colony, Medchal, Pin: 500055, Telangana, both Indian nationals presently residing in Kuwait, have given notice of intended marriage between them under the Foreign Marriage Act, 1969. If anyone has any objection to the proposed marriage, he/she may file the same with the undersigned according to the procedure laid down under the Act/Rule within thirty days from the date of publication of this notice. Communications in this regard can be made by Email **(cw2.kuwait@mea.gov.in)**/ letters / telephonic calls (00965 - 22550171, 00965 - 22533125).

(Hari Shelati)
Second Secretary (Community Affairs) and Marriage Officer.

Embassy of India, Kuwait.
Email: cw2.kuwait@mea.gov.in